25-2 HYD Page_1 .qxp_Layout 1 24/02/24 9:35 pm Page 1



హైదరాబాద్ వార్త



## పూలు, స్వీట్లతో ఉజ్జయిని అమ్మవారి అలంకరణ



బేగంపేట ఫిబ్రవరి 24,ప్రభాతవార్త : ఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆలయంలో ఐదు రోజులుగా జరుగుతున్న సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ,మాణిక్యాల మాత అమ్మవార్లను వివిధ రకాలైన పూలు,స్వీట్లుతో అలంకరించారు.ఈ సందర్భంగా ఉదయం గం 7.30నిలకు ఆలయంలో శాంతి హోమం నిర్వహించారు.అనంతరం కలశం ఉద్వాసన ఊరేగింపు కార్యక్రమం జరిగింది.ఈ రోజు పౌర్ణమిని పురస్కరించుకొని చండీహోమాన్ని నిర్వహించారు.ఈ పూజలలో ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డితో పాటు ఛైర్మన్ రామేశ్వర్,ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.శాంతి హోమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.పూజల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేసారు.

**అమ్మ వారి ఆలయంలో పూజలు నిర్వహించిన కేంద్రమంత్రి సతీమణి కావ్య, కార్పోరేటర్.చీరె.**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన పూజలలో కేంద్ర మంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సతీమణి కావ్య, రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్‌లు పాల్గొని పూజలు నిర్వహించారు.

## భవనంపై నుండి పడి కార్మికుని మృతి



మృతిచెందిన రమేష్‌చంద్రప్రధాన్

దుండిగల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: నిర్మాణంలో ఉన్న ఓ భవనంపై నుండి కార్మికుడి కిందపడి మృతి చెందాడు. ఒడిస్సాలోని గంజాం ప్రాంతానికి చెందిన రమేష్‌చంద్రప్రధాన్(50) జీవనోపాధి కోసం 15రోజుల క్రితం నగరానికి వచ్చి లాలపేటలో నివాసం ఉంటూ రోజువారి కూలీపనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. ఈక్రమంలో శనివారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీలో రమేష్ భవన నిర్మాణ పనులకు వెళ్ళాడు. భవనం నాలుగవ అంతస్థులో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు పైనుండి కిందపడిపోవడంతో తీవ్రగాయాలైయ్యాయి. గమనించిన తోటి కార్మికులు రమేష్‌ను సూరారంలో వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ సాయంత్రం మృతిచెందాడు.

## లాస్యకు కార్లు కలిసిరాలే..

కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్యనందితకు కార్లు కలిసి రావడం లేదని తెలుస్తోంది. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే జి. సాయన్న వాడుతున్న కారును ఆయన మృతి చెందిన అనంతరం లాస్యనందిత కూడా కొద్దిరోజులు వాడింది. గత నవంబర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో కూడా ఆదే కారును వినియోగించింది. ఎన్నికలలో విజయం సాధించిన అనంతరం తండ్రి వినియోగించిన కారును పక్కనపెట్టి నూతనంగా స్కార్పియో కారును కొనుగోలు చేసింది. దీంతోపాటు సాయన్నకు డ్రైవర్‌గా ఉన్న వ్యక్తిని కూడా మార్చేసింది. కాగా ఈనెల 13న నల్గొండలో జరిగిన బీఆర్ఎస్ సభకు హాజరై తరిగి వస్తుండగా నూతన కారు ప్రమాదానికి గురైంది. కారు ముందుభాగం పూర్తిగా ధ్వంసం అయ్యింది. దీంతో ఆ కారును అలాగే వదిలేసింది. నాలుగైదు రోజుల వ్యవధిలోనే మారుతి ఎక్స్‌ఎల్ 6ను కొనుగోలు చేసింది. ఈ కారుకు పీఏ కం డ్రైవర్‌గా మరో వ్యక్తిని నియమించుకుంది. మిగతా సిటీ 3వ పేజీలో

# గన్‌మెన్లు.. ఏమయ్యారు!

సదాశివపేటలోని దర్గాలో పూజలు నిర్వహించి.. ఉదయం 3 గంటలకు మూసాపేట్‌లో కుటుంబ సభ్యులను డ్రాప్ చేసింది లాస్య. కూకట్‌పల్లి వైజంక్షన్ వైపు వెళ్లి.. మళ్లీ ఔటర్ రింగ్‌రోడ్డు ఎక్కింది లాస్య వాహనం. ఒఆర్‌టి సుల్తాన్‌పూర్ వద్ద ఉదయం 5 గంటల 20 నిమిషాలకు లాస్య కారుకు ప్రమాదం జరిగింది.

### ప్రమాద సమయంలో ఎక్కడికి వెళ్లారు?

### ఎమ్మెల్యే లాస్యనందిత ప్రమాదంపై వేగవంతంగా దర్యాప్తు!

ప్రమాద సమయంలో లాస్య గన్‌మెన్‌లు ఎక్కడున్నారనేది? తెలవాల్సి ఉంది. అలాగే ప్రమాదం కంటే ముందు ఉదయం నుంచి ఏం జరిగిందనేది క్లారిటీ లేదు. వాళ్లిద్దరే ఎందుకు వెళ్లారు లాస్య నందిత మరణంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



హైదరాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : సికింద్రాబాద్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నంది కారు ప్రమాదం కేసు దర్యాప్తును పోలీసులు వేగవంగం చేశారు. ప్రమాదం ఎందుకు జరిగింది? ఎలా జరిగింది? అనే దానిపై వివరాలు సేకరిస్తున్నారు. ముందు వెళ్తోన్న వాహనాన్ని ఢీకొట్టడంతో ఓఆర్ఆర్‌పై రెండో లైనులో వెళ్తోన్న వాహనం చివరకు రెయిలింగ్‌ను ఢీకొన్ని ఆగిపోయినట్లు గుర్తించారు. ప్రమాద స్థలం నుంచి దాదాపు 500 మీటర్ల దూరంలో కారు స్పేర్‌పార్ట్స్, కారుపై రాక్‌శాండ్ పౌడర్ పడి ఉండటంతో టిప్పర్ లేదా రెడిమిక్స్ వాహనాన్ని ఢీకొట్టి ఉంటుందని నిర్ధరణకు వచ్చారు. అయితే, ఘటన జరిగినప్పుడు కారు డ్రైవింగ్ చేసిన ఎమ్మెల్యే పిఏ ఆకాశ్ మద్యం తాగి ఉన్నాడా? లేదా? అనే వివరాల నిర్ధరణ కోసం అతని రక్త నమూనాలను పరీక్షల కోసం పంపారు. ఆకాశ్ సెల్‌ఫోన్ వివరాలు కూడా పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఇప్పటికే మేజిస్ట్రేట్ ఎదుట పిఏ ఆకాశ్ వాంగ్మూలం తీసుకున్నారు.ప్రమాదం ఎలా జరిగిందో అర్థం అవ్వట్లేదని ఆకాశ్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. లాస్యనందిత టిఫిన్ తినడం కోసం వెళ్దామని చెప్పడంతో హోటల్స్ వెతుక్కుంటూ వెళ్ళామన్నారు. దర్గా నుంచి హైదరాబాద్ చేరుకున్న తర్వాత లాస్య కార్లో ఉన్న తన అక్క కూతుర్ని ఇంకో కార్లో ఎక్కించి తాము పటాన్‌చెరు వైపు బయలుదేరామన్నారు. ఆక్సిడెంట్ టైమ్‌లో తన మైండ్ బ్లాంక్ అయ్యిందని చెప్పారు.

అయితే ప్రమాదం కంటే ముందే కారు ముందు భాగం లోని పార్ట్స్ పగిలి కింద పడిపోయి ఉన్నాయన్నారు. పటాన్ చెరు డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. ముందు వెళ్తున్న వాహనం ఢీకొట్టి కంట్రోల్ అవ్వక లెఫ్ట్ సైడ్ రేలింగ్‌కి ఎమ్మెల్యే కారు ఢీకొట్టిందన్నారు. నిర్లక్ష్యంగా, అతివేగంగా కారు నడపడంవల్లే ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాద సమయంలో లాస్య గన్‌మెన్‌లు ఎక్కడున్నారనేది? తెలవాల్సి ఉంది. అలాగే ప్రమాదం కంటే ముందు ఉదయం నుంచి ఏం జరిగిందనేది క్లారిటీ లేదు. వాళ్లిద్దరే ఎందుకు వెళ్లారు



లాస్య నందిత మరణంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సదాశివపేటలోని దర్గాలో పూజలు నిర్వహించి.. ఉదయం 3 గంటలకు మూసాపేట్‌లో కుటుంబ సభ్యులను డ్రాప్ చేసింది లాస్య. కూకట్‌పల్లి వైజంక్షన్ వైపు వెళ్లి..మళ్లీ ఔటర్ రింగ్‌రోడ్డు ఎక్కింది లాస్య వాహనం. ఒఆర్‌టి సులాన్‌పూర్ వద్ద ఉదయం 5 గంటల 20 నిమిషాలకు లాస్య కారుకు ప్రమాదం జరిగింది. సిటీ లోపలికి వచ్చి మళ్లీ ఔటర్ రింగు రోడ్డు మీదికి ఎందుకు వెళ్లారు అనేది మిస్టరీగా మారింది. మరోవైపు లాస్య నందిత పీఏ ఆకాశ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. లాస్యనందిత సోదరి నివేదిత ఫిర్యాదు మేరకు కేసు కేసు పెట్టినట్లు చెప్పారు. నిర్లక్ష్యంగా కారు నడిపి తన సోదరి ప్రాణాలు పోవడానికి కారణమయ్యాడని లాస్య సోదరి ఫిర్యాదులో తెలిపారు.పీఏ ఆకాశ్‌పై సెక్షన్ 304 ఏ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బిఆర్ఎస్‌కు డిప్యూటీ మేయర్ దంపతుల రాం.. రాం..



**సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్దం**

తార్నాక, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు. ఆమె భర్త శోభన్ రెడ్డి పార్టీ సభ్యత్వానికి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు శోభన్ రెడ్డి పేర్కొన్నారు. తార్నాక డివిజన్ కార్పోరేటర్ గా గెలిచిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపదాస్ మున్షీ సమక్షంలో 25న కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు డిప్యూటీ మేయర్ కార్యాలయ సిబ్బంది వెల్లడించారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ అదిష్టానంపై మోతె శోభన్ రెడ్డి తీవ్ర అసంతృప్తిలో ఉన్న సంగతి తెలిసిందే ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కూడ వారు కలిశారు. ఈ మేరకు తమ రాజీనామా లేఖను పార్టీ అధినేతకు పంపించారు. పార్టీలో ఉద్యమకారులకు మనుగడలేందటూ రాజీనామా లేఖలో మోతె దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న తనకు పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వలేదని మోతె శోభన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాను పార్టీలోకి తీసుకొచ్చిన నాయకులు ఎమ్మెల్యేలయ్యారని తనకన్న చిన్న వారికి సైతం అందం ఎక్కించారు కాని తన సేవలను అదిష్టానం గుర్తించలేదన్నారు. ఉద్యమంలో కష్టపడిన వారిని పూర్తిగా విస్మరించడం బాదకల్గిస్తుందన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ఇచ్చిన గుర్తింపు తమకు ఇవ్వకపోవడం బాదాకరమన్నారు. ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## శాంతి భద్రతల పటిష్టతకు కట్టుదిట్టమైన చర్యలు

**సిఐ క్రిష్ణ మోహాన్**



కూకట్‌పల్లి జోన్‌ప్రతినిధి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: శాంతి భద్రతల పటిష్టతకు కట్టుదిట్టమైన చర్యలుతీసుకుంటున్నట్లు కూకట్‌పల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ క్రిష్ణమోహన్ అన్నారు. కమిషనర్, ఏసీపీల ఆదేశాల కనుగుణంగా నడుచుకుంటూ ప్రజల సహకారంతో నేరాల అదుపుకు చర్యలు తీసుకుంటామన్నారు. పెట్రోలింగ్‌ని పెంచడంతో పాటు సంఘ విద్రోహ శక్తులపై నిఘా పెట్టి ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని సిఐ కోరారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే ఎంతటివారినైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. నేరగాళ్ళపై నిరంత నిఘా ఉంచి సంఘ విద్రోహ శక్తుల ఆగడాలకు అడ్డుకట్టవేస్తామన్నారు. ఫిర్యాదుదారులకు చట్టపరంగా న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానన్నారు. విధి నిర్వహణలో పోలీసులు జాప్యం చేస్తే నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి భయం లేకుండా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారులకు రక్షణ కల్పించడంలో ముందుంటామన్నారు. నేరస్తుల గురించి సమాచారం అందిస్తే, అందించిన వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని, ఈ విషయంలో ఎలాంటి భయం ముప్పు లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. మిగతా సిటీ 3వ పేజీలో

# మీ వెనకే షీ టీమ్

### పార్కుల్లో పిచ్చి వేషాలు వేస్తున్నారా..?



హైదరాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఉరుకుల పరుగుల జీవితంలో..సాయంత్రం వేళ కుటుంబంతో ఉల్లాసంగా గడపడానికి కొందరు పార్కులకు వస్తుంటారు. వారిలో పిల్లలు, వృద్దులు, మహిళలు కూడా ఉంటారు. వీరందర్ని పట్టించుకోకుండా ప్రేమ జంటలు రొమాన్స్‌లో మునిగి తేలుతున్నాయి. పబ్లిక్ పార్కుల్లో చాలా కాలంగా సామాన్యులను ఇబ్బంది పెడుతున్న సమస్యలపై పోలీసులు దృష్టి సారించారు. సాయంత్రం పూట కుటుంబసభ్యులు, పిల్లలతో సరదాగా గడుపడానికి వెళుతున్న వారికి అక్కడికి వచ్చిన జంటలు చేస్తున్న చేష్టలు ఇబ్బందిగా మారింది. ఎవరు చూస్తున్నా..ఏం చేస్తున్నా కూడా యువ జంటలు పార్కుల్లో వెకిలి చేష్టలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పొదల దగ్గర బహిరంగంగా..బెంచీల మీద కూర్చుని ముద్దులు పెట్టుకోవడం, కౌగిలించుకోవడం, మరికొందరు హద్దు మీరి ప్రవర్తిస్తున్నారు. దీంతో ఫ్యామిలీలతో పార్కులకు వెళ్లినవారు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ఇందిరాపార్కు, కృష్ణకాంత్ పార్కు, నెక్లెస్ రోడ్డు ప్రాంతాల్లో ఇలాంటి దృశ్యాలు తరచూ కనిపిస్తున్నాయి. ఆ ప్రేమలో మునిగి తేలుతున్న జంటలకు ఇవి మామూలు విషయాలుగానే అనిపించినా వారిని చూస్తున్న వారికి మాత్రం చాలా కలవరపెడుతున్నాయి. ముఖ్యంగా చిన్నారులకు కనిపిస్తే వారికి ఊహించని ఆలోచనలు వచ్చే అవకాశం ఉంది. కాలేజీ పూర్తి చేసి రిలాక్స్ అయ్యేందుకు వచ్చే యువత కూడా దీని వల్ల దారి తప్పే ప్రమాదం ఉంది. అఫీసులో పని ముగించుకుని నడుచుకుంటూ వచ్చే పెద్దలకు ఇది కాస్త ఇబ్బందిగా మారింది.

అయితే గతంలో ఇందిరాపార్కు యాజమాన్యం దీన్ని చక్కదిద్దేందుకు కొన్ని ప్రయత్నాలు చేసినా వివాదంగా మారింది. పార్కులోని ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా, 2021 ఆగస్టులో, పార్కు వెలుపల 'పెళ్లి కాని జంటలకు అనుమతి లేదు' అని యాజమాన్యం బోర్డు పెట్టింది. ఇది వివాదాస్పదంగా మారడంతో వెనక్కి తీసుకున్నారు. అప్పటి నుంచి ఆయా పార్కుల్లో యువత జంటలు ప్రేమాయణం సాగిస్తున్నారు. దీంతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన షీ టీమ్స్ శుక్రవారం రంగంలోకి దిగింది. పార్కులు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో అనుచితంగా ప్రవర్తించినందుకు 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇందిరాపార్కు, నెక్లెస్ రోడ్, కృష్ణకాంత్ పార్కు, పలు బహిరంగ ప్రదేశాల్లో జంటలను షీ టీమ్స్ పట్టుకుంది.

ఇకపై ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని కౌన్సెలింగ్ ఇచ్చి జరిమానా విధించి అక్కడి నుంచి పంపిణీ చేశారు. బహిరంగ ప్రదేశాల్లో సామాన్యులకు ఇబ్బంది కలిగిం చే పనులు చేయరాదని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని షీ టీమ్స్ హెచ్చరించింది. ఇక నుంచి బహిరంగ ప్రదేశాల్లో నిఘా ఉంటుందని షీ టీమ్ అధికారులు వెల్లడించారు.

## ఈశ్వరీబాయి సేవలు మరువలేనివి

**మాజీ మంత్రి గీతారెడ్డి**

అడ్డగుట్ట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకురాలు, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరీబాయి బడుగు బహీనవర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం ఈశ్వరీబాయి జయంతి, వర్థంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని మాజీ మంత్రి డాక్టర్ జే. గీతారెడ్డి తెలిపారు. ఈశ్వరీబాయి 33వ వర్థంతిని పురస్కరించుకొని శనివారం మారేడ్‌పల్లి సెయింట్ జాన్స్ చర్చి చౌరస్తాలోని కాస్యవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి జైలు శిక్షను అనుభవించిందని కొనియాడారు. రెండు పర్యాయాలు చిలకలగూడ డివిజన్ కౌన్సిలర్‌గా, నిజాంబాద్ జిల్లా యెల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పనిచేసి దళితుల అభ్యున్నతికి ఎనలేని సేవలు అందించారని, ఆమె సేవలను దృష్టిలో పెట్టుకొని 30 సంవత్సరాల నుంచి ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా నర్సింగ్ కళశాలను నెలకొల్పడంతో ప్రతియేటా వందలాది మంది ప్రయోజనం పొందుతున్నారన్నారు.



ఈశ్వరీబాయికి నివాళులు అర్పిస్తున్న మాజీమంత్రి గీతారెడ్డి

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ రాంచంద్రారెడ్డి, అడ్మినిస్ట్రేటర్ మేఘనారెడ్డి, దళిత సంఘాల నేతలు లింగస్వామి, దయానంద్, బాలకృష్ణ, పీవీ రమణ, శివకుమార్, మహేశ్వర్‌రాజు, ఉమేష్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు దారి తీసిన వివాహేతర సంబంధం

### నలుగురు నిందితులకు రిమాండ్



హత్యకు పాల్పడిన నిందితులను రిమాండ్ కు తరలిస్తున్న ఉప్పల్ పోలీసులు

ఉప్పల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: తమ్ముడి భార్యతో అక్రమ సంబంధం పెట్టుకోవడమే కాకుండా ఆయన కూతురిపై ఆశ పడిన ఒక వ్యక్తిని పథకం ప్రకారం బంధువుల సహాయంతో హత్య చేసిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఉప్పల్ పీఎస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజా రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అంబర్‌పేట్‌కు చెందిన పుస్తకాల సాయికుమార్ (43), పుస్తకాల చంద్ర ప్రకాష్‌లు చిన్నన్న పెదనాన్న కుమారులు.. అన్న చంద్రప్రకాష్ చనిపోయారు. సాయికుమార్, తన తమ్ముడి భార్య శారద(40)తో అక్రమ సంబంధం ఏర్పరచుకున్నారు. సాయికుమార్ మరదలితో అక్రమ సంబంధం ఏర్పరచుకోవడంమే కాకుండా వదిన కూతురుపై ఆశపడటంతో సాయికుమార్‌ను ఎలా అయిన వదిలించుకోవాలి ప్రయత్నంలో హత్యపై పథకం పన్నింది. శారదకి తెలిసిన బంధువు దీపక్‌కుమార్(42), అతని స్నేహితుడు బాలకృష్ణ(35) తో శారద, శారద కూతురు శివాని(23), సాయి కుమార్‌ని అంతం చేయడానికి నాగోల్‌లో పథకం రచించారు. ఉప్పల్‌లోని జెన్ ప్యాక్ వద్దకి ఈ నెల 21న సాయికుమార్ ని శారద రప్పించింది. అక్కడే కాపు కాస్తున్న దీపక్‌కుమార్, బాలకృష్ణ, శివానిలు సాయికుమార్ కళ్ళలో కారం చల్లి, కత్తితో విచక్షణ రహితంగా పొడిచి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, సాయి కుమార్‌ని గాంధీ హాస్పిటల్‌కి తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 22న సాయికుమార్ మృతి చెందాడు. మర్డర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేశారు, ఈ సమావేశంలో ఏసీపీ పురుషోత్తంరెడ్డి, సిఐ ఎలక్షన్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు.

## గురుకుల టీచర్ అభ్యర్థుల సమస్యను పరిష్కరించండి

**డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కకు నిరుద్యోగ జేఏసీ వినతి**

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: గురుకుల పాఠశాల టీచర్ పోస్టుల భర్తీలో ఆప్షన్ పద్దతి పాటించి వారిని న్యాయం చేయాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్ర మార్కను కోరారు. ఈమేరకు శనివారం పలువురు అభ్యర్థులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నీలం వెంకటేష్ మాట్లాడతూ గతేడాది గురుకుల బోర్డు డిగ్రీ లెక్చరర్, పిజిటి, టీజిటి లాంటి అనేక ఉద్యోగ నియామకాలకు వరుస నోటిఫికేషనుల్ల జారీ చేశారని దీంతో అర్హత కలిగిన వవేలాదిమంది నిరుద్యోగులు అన్ని ఉద్యోగాలకు దరఖాస్తు చేసు కుని పరీక్షలు రాశారన్నారు. బోర్డు వెల్లడించిన ఫలితాల్లో ఒకేఅభ్యర్థి.. ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఒకే అభ్యర్థి వివిధ ఉద్యోగాలకు ఎంపిక కావడం వల్ల ఎక్కువ ఉద్యోగాలు సాధించిన వ్యక్తి ఏదో ఒక ఉద్యోగాన్ని ఎంచుకుని మిగతా వాటిని వదిలేశారని ఫలితంగా ఆఅభ్యర్థి వదిలి వెళ్ళిన ఉద్యోగాలు ఖాళీగా ఉండటం వల్ల తర్వాత మెరిట్ లిస్టులో ఉన్న అభ్యర్థులకు తీరని నష్టం జరుగుతుం దన్నారు. మంత్రిని కలిసి వారిలో అభ్యర్థులు ప్రీతం కుమార్, బాలరాజు, కుమార్, శ్రీనివాస్, హస్మబేగం, కవిత, ఉపేందర్, లావణ్య, సుజాత ఉన్నారు.



అభ్యర్థులతో కలిసి డిప్యూటీసిఎంను కలిసి చైర్మన్ నీల వెంకటేష్ తదితరులు

**మహిళలకు ఉపాధి కల్పించటానికి**

## కొత్త యూనిట్స్ ఏర్పాటుకు ప్రణాళికలు

**మేడ్చల్ జిల్లా డిఆర్‌డిఓ ఎం.సాంబశివరావు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : మహిళలకు ఉపాధి కల్పించటానికి కొత్త యూనిట్స్ ఏర్పాటుకు ప్రణాళికలు చేపట్టనున్నట్లు మేడ్చల్ జిల్లా నూతన డిఆర్‌డిఓ ఎం.సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ కార్యాలయంలో డిఆర్‌డిఓ ఎం.సాంబశివరావు మాట్లాడుతూ మహిళా సాధికరతకు, ఉపాధి కల్పించటానికి కొత్తగా యూనిట్స్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు రుణాలు సాధికారతకు స్వయం ఉపాధితో పాటు యూనిట్స్ ఏర్పాటు చేస్తూ ఉపాధి కల్పించటానికి కూడ కృషి జరుగుతుందన్నారు. అదే విధంగ ఎన్ఆర్ఇజిఎస్ కింద ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనికల్పించటానికి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతం తక్కువగ ఉన్నందున 350మంది కూలీలు పనులు చేస్తూ ఉన్నారని ఈ వారంలో కూలీ పనులు చేస్తున్న వారు 457మంది వరకు కూలీలు చేరి ఉపాధి హామీ పనులు చేస్తున్నారని అన్నారు. అదే విధంగ మహిళా సంఘాలలో మహిళలకు కొత్తగ బట్టలు కుట్టటానికి విద్యార్థులకు యూనిఫామ్స్ అందించటానికి కుట్టుమిషన్ సెంటర్‌లను పరిశీలిస్తున్నట్లు, కొత్త యూనిట్స్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించటానికి కేంద్రాలను పరిశీలిస్తున్నామని డిఆర్‌డిఓ సాంబశివరావు పేర్కొన్నారు. జిల్లాలోని ఐదు మండలాల్లో ఉపాధి హామీ పనులు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని మండలాల ఎంపిడిఓల సంబంధిత అధికారుల సహకారంతో మహిళా సంఘాలకు స్వయం ఉపాధి, యూనిట్స్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పనకు కూడ యోచిస్తున్నట్లు డిఆర్‌డిఓ ఎం,సాంబశివరావు తెలిపారు.

## ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన లక్ష్మారెడ్డి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాంను శనివారం టీజేఎస్‌పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు మారం లక్ష్మారెడ్డి కలిశారు. టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నిక కాగా ఆయన నివాసానికి వెళ్లిన లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన లక్ష్మారెడ్డి ఇటీవల మోకాళ్లకు శస్త్ర చికిత్స చేయించుకొని పూర్తిగా కొలుకోవడంతో కోదండరాంను కలిసి వచ్చారు. ఈసందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఘట్‌కేసర్ మున్సిపల్ అభివృద్ది, ఆర్‌ఓబీ నిర్మాణ ప్రగతి, టీజేఎస్ పార్టీ పటిష్టతపై ఆయన చర్చించారు.

## సేవాలాల్ మహారాజ్ పేరిట

# ఎల్‌బి స్టేడియంలో ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్

సైఫాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: బంజారాల ఆరాధ్య దైవం శ్రీసేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్సీ, టి-పిసిసి రాష్ట్ర నాయకుడు సభావత్ రాములునాయక్ చేపట్టిన సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఉదయం ఎల్‌బి స్టేడియంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ పేరిట రాష్ట్రంలో తొలి సారిగా గిరిజన, లంబాడీ యువతకు క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. శని, ఆది, సోమవారాల్లో ఈ టోర్నమెంట్ కొనసాగుతుందని, మొత్తం 16 జట్లు పాల్గొంటున్నాయని, విన్నర్‌కు లక్ష రూపాయలు, రన్నర్‌కు 50 వేల రూపాయలు నగదు బహుమతి ప్రదానం చేస్తామని, ప్రతి ఆటగాడికి సర్టిఫికేట్లు ప్రదానం చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో అన్ని రకాల క్రీడలను నిర్వహిస్తున్నామని చెప్పారు. సేవాలాల్ మహారాజ్ జయంతికి సిఎం రేవంత్‌రెడ్డి సెలవు దినాన్ని ప్రకటించడమే కాకుండా ఉత్సవాలకు ప్రతి ఏడాది ఇచ్చే కోటి రూపాయల నిధులను ఈ ఏడాది రెండు కోట్ల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.శ్రీకాంత్‌గౌడ్, రాజేందర్‌నాయక్, చిన్న శ్రీశైలంయాదవ్, వివిధ శాఖల అధికారులు మోహన్‌సింగ్, కాశీంరామ్‌నాయక్, వెంకట్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోయిన్‌పల్లి న్యూసిటీ కాలనీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ చైర్మన్ జంపన ప్రతాప్, ప్రెసిడెంట్ నారాయణ, సలహాదారుడు హరగోపాల్‌ల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యుల ప్రత్యేక ఏర్పాట్లతో అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో ప్రారంభం అయ్యాయి. ఈ నేపధ్యంలో ఆలయ ప్రాంగణంతో పాటు ఆలయ పురవీధులను స్వాగత తోరణాలతో పాటు రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవతామూర్తులు యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట, పూర్ణాహుతి, ధ్వజారోహణ లాంటి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యాక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ దంపతులు, ఆలయ కార్యాదర్శి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో బీజేపీ నాయకులు కంటోన్మెంట్ ఇంచార్జి శ్రీగణేస్,నరేష్, ఆలయ కమిటీ సభ్యులు జగన్నాధం, రాంమోహన్, సాంబశివరావు, నర్సింగ్‌రావు, పెంటారెడ్డి, యాదయ్య, హన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేద వర్గాలకు మేలు జరుగుతుంది

**సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని**



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని

బేగంపేట ఫిబ్రవరి 24,ప్రభాతవార్త : ఉచిత వైద్య శిభిరాలతో పేద,మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని,మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.శనివారం రాంగోపాల్‌పేట డివి జన్ పరిధిలోని కళాసిగూడాలో మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని తలసాని రాంగోపాల్‌పేట మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణాగౌడ్‌తో కల్సి ప్రారం భించారు.ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పేదలు అత్యధికంగా నివసించే బస్తీలలో ఇలాంటి శిభిరాలను మరిన్ని నిర్వహించాలని సూచించారు.వైద్య శిభిరంలోని ప్రతి కేంద్రం వద్దకు వెళ్లి అక్కడికి వచ్చిన వారిని తలసాని ఆప్యా యంగా పలుకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్, మల్లిఖార్జున్‌గౌడ్,బీఆర్ఎస్ అద్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, శేఖర్‌గౌడ్, వేణు,శివ,వెంకటేష్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటినుంచి గచ్చిబౌలిలో ప్రోకబడ్డీ ప్లేఆఫ్స్ పోటీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: పికెఎల్ పదోసీజన్ ట్రోఫీ తదిపోరుకు సిద్దమైంది. పన్నెండు వారాల హోరాహోరి పోటీల తర్వాత లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచిన ఆరుజట్లు సోమవారం నుంచి హైదరాబాద్‌లో జరిగే ప్లేఆఫ్స్‌లో తలపడేందుకు సిద్దమయ్యాయి. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జిఎంసీ బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సోమవారం జరిగే రెండు ఎలిమినేటర్ మ్యాచ్‌లతో కబడ్డీ ఫీవర్ భాగ్యనగరాన్ని ఊపేయనుంది. పట్టిలో మూడోస్థానంలో నిలిచిన దబాంగ్ ఢిల్లీ కెసి ఎలిమినేటర్ 1 పోరులో ఆరోస్థానంలో ఉన్న పట్నా పైరేట్స్‌తో తలపడుతుంది. ఎలిమినేటరన 2లో నాలుగోస్థానంలోని గుజరాత్ జెయింట్స్ ఐదో స్థానం సాధించిన హర్యానా స్టీలర్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈనాలుగు జట్లు ఈనెల 28,బుధవారం జరిగే సెమీఫైనల్స్‌లో చోటుకోసం నువ్వానేనా అన్నట్లు తలపడనున్నాయి. లీగ్‌దశలో సత్తాచాటిన పాయింట్ల పట్టికలో తొలిరెండుస్థానంలో నిలిచిన టేబుల్ టాపర్ పునేరి పల్టాన్, రెండోస్థానంలోని జైపూర్ పింక్ పాంథర్స్ ఇప్పటికే సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈమేరకు శనివారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లీగ్ కమిషనర్ అనుపమ్ గోస్వామి మ్యాచ్‌వివరాలను ఆయా జట్ల ఆటగాళ్లతో కలిసి వెల్లడించారు.

## మేడారం సమ్మక్క సారలమ్మకు నిలువెత్తు బంగారం

# సమర్పించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని 80 కేజీల నిలువెత్తు బంగారం (బెల్లం) తులాభారాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడం ఆనవాయితిగా వస్తుందని, ఈ సంవత్సరం కూడా దర్శించుకోవడం జరిగిందన్నారు. అమ్మవారల కృపతో కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్‌గౌడ్, నాయకులు మామిడాల రవీందర్‌రెడ్డి తదితరులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి ప్రధమ వార్షికోత్సవ వేడుకలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

వివేకానంద నగర్ కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి పాపారాయుడు నగర్ కాలనీలోని సంజీవ ఆంజనేయస్వామి ప్రధమ వార్షికోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ నాయకుడు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శత్రువర్గ భయంకరుడు, రామభక్త పారాయణుడు, సౌమ్యుడు, బుద్ధి, బలం, ధైర్యం ఉన్న ఆంజనేయస్వామిని పూజించడం వల్ల సర్వ భయాలు తొలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మాధాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, పార్టీ నాయకులు ప్రసాద్, పోతుల రాజేందర్, కాశినాథ్ యాదవ్, నర్సింగరావు, భాస్కర్‌రెడ్డి, వెంకటరావు, భాస్కరరావు, దేవేందర్‌రావు, తిరుపతిరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం



చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: మాఘపూర్ణిమ సందర్భంగా శనివారం గాంధీనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్ స్ట్రీట్‌నెంబర్-6లో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో వద్ద బిజెపి డివిజన్ నేత హనుమంతు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బిజెపి ముషీరాబాద్ నియోజకవర్గం అభ్యర్థి పూస రాజు, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో బిజెపి నేతలు నవీన్‌కుమార్, రవికుమార్, స్థానికులు శకుంతల, డి.కె.శ్రీనివాస్, సాయి వరుణ్ పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న కాలేరు వెంకటేష్, విజయ్‌కుమార్‌గౌడ్

## 116 మందికి కల్యాణలక్ష్మీ, షాదీముబాకర్ చెక్కుల పంపిణీ

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: అంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం పలువురు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈమేరకు శనివారం అంబర్‌పేట్ ఎమ్మార్వో కార్యాలయంలో కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, పద్మ వెంకట్‌రెడ్డి, అమృతలతో కలిసి 11మంది లబ్దిదారులకు 1.6కోట్ల చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో అంబర్‌పేట్ ఎమ్మార్వో వీరాబాయి ,డిప్యూటీ ఎమ్మార్వో సయ్యద్ హాజీ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్యాంసుందర్



శ్యాంసుందర్‌కు నియామకపత్రం అందిస్తున్న రోహిన్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: బంజారాహిల్స్ ఇందిరానగర్ బస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిన్నపట్ల శ్యాంసుందర్ గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు శనివారం ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి శ్యాంసుందర్‌కు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా రోహిణ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడే కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గుర్తిస్తూనే ఉంటుందని కార్యకర్తలకు ఎప్పటికి అండగా నిలుస్తుందన్నారు. శ్యాంసుందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సిఎం రేవంత్‌రెడ్డి, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే,రాహుల్‌గాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి సేవలందించాలి

**రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తనయుడు కోవ రాహుల్**

చిక్కడపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి,రాష్ట్రానికి సేవలందించాలని బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తనయుడు కోవ రాహుల్ పేర్కొన్నారు. శనివారం చిక్కడపల్లిలోని అభ్యుదయ ఉన్నత పాఠశాలలో సామాజికవేత్త దోనేటి సత్యంతో కలిసి తూఫాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం జరిగింది. నేటితరం యువత ఉద్యోగం, సంపాదనతో పాటు సమాజహిత కార్యక్రమాల్లో పాల్గొనడం మంచి సంప్రదాయమని జరిగింది. ఫౌండేషన్ అధ్యక్షుడు డి.బాలకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అభ్యుదయ హైస్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, చిలుకూరి లలిత, తాడేపల్లి శ్రీనివాస్, బిజెపి ఓబీసీ నాయకులు తొలుపునూరి రమేశ్ గౌడ్, లక్ష్మీనారాయణ(బంటి), రవీందర్‌గౌడ్, పిల్లల కుటుంబ సభ్యులు, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికులకు చీరలు పంపిణీ



హైదర్షాకోట్‌లో పని చేస్తున్న మహిళా పారిశుద్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి

నార్సింగి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : హైదర్షాకోట్‌లో పారిశుద్య కార్మికులుగా పని చేస్తున్న మహిళా కార్మికులకు శనివారం కార్పోరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండ,వాన, చలిలను లెక్క చేయకుండా పారిశుద్య కార్మికులు పని చేయడం వల్లనే మన ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు. వారు ఒక్క వారం రోజుల పాటు పనిని మానేస్తే మన ఇళ్ల పరిసరాలన్నీ, వీధులు, రోడ్లన్నీ దుర్గంధంతో నిండిపోతాయన్నారు. సకాలంలో నీరు, కరెంటు సరఫరా లేక పోవడంతో మనమంతా తీవ్ర ఇబ్బందులు పడుతామన్నారు. కార్మికులను చిన్న చూపు చూడవద్దని, వారిని గౌరవించడం నేర్చుకోవాలని పుష్పారెడ్డి సూచించారు. పారిశుద్య కార్మికులకు చీరలు ఇవ్వడం వలన చాలా సతోషం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు టింకురెడ్డి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభవాని లింగేశ్వరాలయంలో అన్నదానం

కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: శనివారం పౌర్ణమి సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డు 6 తాడ్‌బండ్ తవాయిపూరలో శ్రీభవాని లింగేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యాక్రమం జరిగింది. ఈ కార్యాక్రమంలో ముఖ్యఅతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. శివారెడ్డి, టింకు, సంజయ్, మధు, ప్రవీన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



ఈస్ట్ మారేడుపల్లిలో ఈశ్వరిబాయి వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆర్‌పిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మహేష్‌బాబు

# షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ చొరవతో అధికారులకు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు

**పాల్గొన్న సీనియర్ ఐఏఎస్ అధికారులు శశాంక్ గోయల్, శ్రీధర్, రాహుల్ బొజ్జ**



హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : హాస్టల్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసము, చైతన్యమే కొండంత అండ అని సైకాలజీ ప్రొఫెసర్లు అన్నారు. ఇటీవల సంక్షేమ గృహాలలో జరుగుతున్న వరస సంఘటనలపై డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో షెడ్యూల్ కులాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్ సూచన మేరకు షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ అధికారులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంసిఆర్‌హెచ్‌ఆర్డి డైరెక్టర్ జనరల్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశాంక్ గోయల్ మాట్లాడుతూ ఓరియంటల్ శిక్షణ తరగతులు హాస్టల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. హాస్టల్ విద్యార్థులకు మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఒకరోజు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడాన్ని సాంఘిక సంక్షేమశాఖ అధికారులను అభినందించారు. జిల్లా అధికారులకు జరిగిన ఓరియంటేషన్ శిక్షణ తరగతుల తీరుపట్ల షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎన్.శ్రీధర్, కమీషనర్ రాహుల్ బొజ్జ సంతృప్తి వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం అంతా విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండి వారి బాగోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. జిల్లా స్థాయిలో వసతి గృహ సంక్షేమ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులను సమన్వయ పరిచే విధంగా శిక్షణ తరగతులను నిర్వహించాలని జిల్లా అధికారులను కోరారు. హాస్టల్ విద్యార్థుల విద్య, వైద్యం, ఆరోగ్య సమస్యల విషయంలో ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అడిషనల్ డైరెక్టర్ డి.ఉమాదేవి, జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డిలు శిక్షణ తరగతులను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యాలయ అధికారులు, సిబ్బంది, తెలంగాణలోని 33 జిల్లా, సహాయ సంక్షేమ, వసతి గృహ సంక్షేమ అధికారులు దాదాపు 100మంది తరగతులకు హాజరయ్యారు. జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి వందన సమర్పణతో అధికారులు ఆసక్తిగా శిక్షణ తరగతులలో పాల్గొనడం మరో విశేషం.

## ఆరోగ్య పరిరక్షణ ఆహార నియమాలే కీలకం



ఎంఎంఎస్ పాఠశాల విద్యార్థులు రూపొందించిన ఫుడ్‌ఫెస్టివల్‌లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్, కో-ఆప్షన్ సయ్యద్ రషీద్ తదితరులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : విద్యార్థిదశ నుండే ఆరోగ్య పరిరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహణ కీలకమని గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరిరావు అన్నారు. శనివారం ప్రకాశంపంతులునగర్ ఎంఎంఎస్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ఫుడ్‌ఫెస్టివల్‌కు ఆయన పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆహార నియమ, నిబంధల విషయాన్ని తెలియజెప్పటం ద్వారా మంచి విషయాలను తెలియజేసినట్లు అవుతుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థుల్లో అన్ని విషయాలతో పూర్తి అవగాహణ కల్పించేందుకు కొత్తకొత్త కార్యక్రమాలతో ప్రోత్స హిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షులు దొండేటి విజయరామిరెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెట్స్ అసోసియేషన్ (ట్రస్మా)అధ్యక్షులు రామేశ్వర్‌రెడ్డి, శ్రీసాయి విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు, బ్రైట్ హైస్కూల్ కరస్పాండెంట్ వినోద్‌జాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్, టిఆర్ఎస్ నాయకులు సుంకరి శివ ముదిరాజ్, సాజిద్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిధులకు ఎంఎంఎస్ పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్ శాలువాలతో సత్కరించారు.

## సంత్‌సేవాలాల్ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకం

**ఎమ్మెల్యే ముఠాగోపాల్**



ప్రసంగిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: సంత్‌సేవాలాల్ మహారాజ్ జీవితం స్ఫూర్తి దాయకం అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సేవాలాల్ సేన గ్రేటర్ అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం బాగ్‌లింగంపల్లి లంబాడితండలో బంజారాల ఆరాధ్యదైవం సద్గురు సంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ముఠాగోపాల్, బిఆర్ఎస్‌యువనేత ముఠాజయసింహా, సేవాలాల్ సేన వ్యవస్థాపకుడు భూక్య సంజీవ్‌నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబునాయక్ హాజరై సేవాలాల్ సేవలను కొనియాడారు. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం లంబాడితండాలను గ్రామపంచాయితీలుగా గుర్తించి వారి సంక్షేమాభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ బిక్షునాయక్, రఘురామ్‌రాథోడ్, రేఖానాయక్, దేవేందర్‌నాయక్, హోబినాయక్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

# నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని పాపారాయుడు నగర్‌లో గల శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవంలో శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీసీతారామచంద్ర స్వామి వార్ల కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే వేదిక పై 300 మంది గంటపాటు ఎలక్ట్రానిక్ కీబోర్డు వాయించి ఏసియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు



ఏసియా బుక్ ఆఫ్ రికార్డు సర్టిఫికెట్లతో చిన్నారులు

తార్నాక, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఒకే వేదిక పై 300 మంది విద్యార్థులు గంటపాటు ఎలక్ట్రానిక్ కీబోర్డు వాయించి పాటలు పాడటంతో ఏసియా బుక్ ఆఫ్ రికార్డులో చోటుదక్కించుకున్నారు. యషువా బెత్ హల్లెల్ మినిస్ట్రీస్ విజయవాడ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ ఫీట్ సెయింట్ థామస్ చర్చ్ వేదిక అయ్యింది. ఈ ఫీట్ ను ప్రత్యక్షంగా చూసిన ఏసియా బుక్ ఆఫ్ రికార్డు వారు వారికి చోటు కల్పిస్తున్నట్లు పేర్కొంటూ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు ఆగస్టీన్ దండింగి మాట్లాడుతూ నేడు పిల్లలు వీడియోగేమ్స్, సెల్‌ఫోన్ల బారిన పడకుండా ఉండేందుకు తమ ప్రయత్నంగా ఉచితంగా ఆన్‌లైన్‌లో మ్యూజిక్‌లో శిక్షణనిస్తూ పాటలు నేర్పుతున్నామని చెప్పారు. తాము స్థాపించిన శిక్షణ స్కూల్లో 4000 వేల మందికి పైగా శిక్షణనిచ్చినట్లు చెప్పారు. న్యాయ నిర్ణేత డా. వసుధ అశోక్ పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ హెప్సీబా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో శైనీ, శ్రీకాంత్ దేవ్, ఎజ్రా శాస్త్రి, దుష్యంత్, జాన్ విలియమ్స్, డెబొరా, కళ్యాణి, సునిల్‌తో పాటు చిన్నారుల తల్లి,తండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోకాపేట్‌లో

# నేడు మల్లన్న కల్యాణోత్సవం

నార్సింగి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : గండిపేట మండలంలోని కోకాపేట్‌లో నేడు మల్లన్న కళ్యాణ మహోత్స వేడుకలు జరుపుతున్నామని యాదవ సంఘం ప్రతినిధి, బిజెపి నార్సింగి మున్సిపల్ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ తెలిపారు. కోకాపేట్ పుర ప్రముఖులు, యాదవ సంఘంల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ భ్రమరాంభ క్యాతమ్మ మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవంను వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివారం గంగతెప్ప, అభిషేకం, ఊరేగింపు, జాతర వంటి మహోత్సవాలు జరుగుతాయని, సోమవారం సౌడమ్మ అమ్మవారి బోనాల వేడుకలుంటాయని వివరించారు. ఈ వేడుకల్లో భారీ ఎత్తున భక్తజనం పాల్గొని స్వామివారి కరుణా,కటాక్షాలకు పాత్రులు కావాలని బిక్షపతి యాదవ్ కోరారు.

## వైభవోపేతం సద్గురు శ్రీత్యాగరాజ స్వామివారి సంగీత ఆరాధనోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపక బృందం

మెహిదీపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషాసాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్‌లోని శ్రీఅన్నమాచార్య ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల సౌజన్యంతో సద్గురు శ్రీత్యాగరాజ స్వామివారి సంగీత ఆరాధనోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి పంచరత్న కీర్తనల గోష్టిగానం నిర్వహించి ఆహుతులను అలరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.రమణమూర్తి, రామ్‌కోఠి త్యాగరాజ ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ ముతాలిక్, అధ్యాపకులు లావణ్యలత, వాసాగోపినాద రావు, రమణమూర్తి, రాజగోపాలాచారి, జయకుమారాచార్య, జైకిషన్, సి.నాగేశ్వర్‌రావులతో పాటు పలువురు సంగీత అభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రవినాయక్ నేనావత్



తార్నాక, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: బీజేపీ ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రవినాయక్ నేనావత్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి ఉమా శంకర్, ఎస్టీమోర్చ రాష్ట్ర అధ్యక్షుడు డా.కళ్యాణ్ నాయక్ ఉత్తర్వులను జారీ చేశారు. మూడో సారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను నియమించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌రావులకు కృతజ్ఞుతలన్నారు. గిరిజనుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు.

## బాల్‌మెన్ పోటీలలో అంబేద్కర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఉస్మానియా విశ్వవిద్యాలయం కాలేజియేట్ బాల్‌మెన్(నెట్‌బాల్) ఛాంపియన్ షిప్ పోటీలలో శనివారం బాగ్‌లింగంపల్లి కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. కాచిగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అవంతి కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన పోటీలలో విజేతలుగా నిలిచిన జట్టుకు బహుమతులు అందించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో తలపడి 6-5 తేడాతో విజయం సాధించారు. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల టోర్నమెంట్ కార్యదర్శి డాక్టర్ కె.కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎస్.సోమేశ్వర్, ఫిజికల్ డైరెక్టర్ జె.శ్రావణ్ పాల్గొన్నారు. నెట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ప్రోత్సహించి సహకరించిన యాజమాన్యానికి, డైరెక్టర్, ప్రిన్సిపాల్స్, అడ్మిన్ ఆఫీసర్లకు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## యోగ, ధ్యానం ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: యోగ, ధ్యానం ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్యపార్కులో వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో యోగా, సహజ వైద్య చికిత్స అవగాహన సదస్సు క్లబ్ ప్రధాన కార్యదర్శి బి.వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగింది.

# ఎస్‌జిఎఫ్ నిధులను సిఎం విడుదల చేయాలి: సబితారెడ్డి



ప్రసంగిస్తున్న సబితా ఇంద్రారెడ్డి: పక్కన మేయర్, డిప్యూటీ మేయర్

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మహేశ్వరంనియోజకవర్గంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు గతప్రభుత్వం మంజూరుచేసిన ఎస్‌జిఎఫ్ (స్పెషల్ గ్రాంట్ ఫండ్) నిధులను ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేయడం సరికాదనీ ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి నిధులను విడుదలచేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి కోరారు. శనివారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సాధారణసమావేశం కమీషనర్ చంద్రశేఖర్‌ఆధ్వర్యంలో మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం సందర్భంగా హాజరైన సబితారెడ్డి డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి తదితరులతో కలిసి మాట్లాడుతూ మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లు, జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీల ప్రజల అవసరాలు, అక్కడి ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని గత సిఎం కార్పొరేషన్లకు రూ.50కోట్లు, మున్సిపాలిటీలకు రూ.25 కోట్ల చొప్పున ప్రత్యేక నిధులను మంజూరు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సదరు నిధులను నిలిపివేశారన్నారు. తమది ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న సిఎం రేవంత్‌రెడ్డి నిధులు విడుదలకు చర్యలు తీసుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. కాగా కౌన్సిల్ మీటింగ్‌లో మీర్‌పేట్ పెద్దచెరువు, మంత్రాల చెరువు సుందరీకరణ బ్యాలెన్స్ పనుల కోసం నిధులను కేటాయించడం జరిగిందనీ ఇప్పటికే జిల్లెలగూడ సంద చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అదే విధంగా మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ప్రజల కోసం క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ప్రశాంతంగా కౌన్సిల్ సమావేశం.. పలువురు గైర్హాజర్**

మీర్‌పేట్ మేయర్ దుర్గ దీప్‌లాల్‌పై అవిశ్వాసం ప్రకటించి ఇటీవల పలువురు కార్పొరేటర్లు కలెక్టర్‌కు లేఖను ఇచ్చిన తర్వాత జరిగిన మీటింగ్ ప్రశాంతంగా జరగడం గమనార్హం. ఎమ్మెల్యే సబితారెడ్డి హాజరైన సమావేశంలో ఎజెండా ప్రకారం పలుఅంశాలపై చర్చించారు. కార్పొరేషన్ అభివృద్ధి, పెండింగ్ పనులపై సమీక్ష జరిపారు. అయితే మేయర్ అవిశ్వాసం ప్రకటించిన కలెక్టర్‌కు లేఖ ఇచ్చిన కార్పొరేటర్లలో కొందరు హాజరుకాగా మరి కొందరు గైర్హాజరయ్యారు. మొత్తం మీద ఈ సమావేశానికి హాజరైన వారిలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బిఆర్ఎస్, బిజెపి ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్‌రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, బొక్క రాజేందర్‌రెడ్డి, సిద్దాల లావణ్యబీరప్ప, ముద్దా పవన్‌కుమార్, పెండ్యాల నర్సింహ, పెండ్యాల శివపార్వతి, ఉయ్యాల నవీన్‌గౌడ్, కీసర హరినాథ్‌రెడ్డి, ఎనుగుల అనిల్ యాదవ్, సిద్దాల పద్మ అంజయ్య, గడ్డమీది రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, మేకల అరుణ రవీందర్‌రెడ్డి, బైగళ్ళ బాలమణి, పసునూరి బిక్షపతిచారి, భీంరాజ్, కీసరి హరినాథ్‌రెడ్డి, కీసరి జమునా కృష్ణారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎం.ఎ. రజాక్, స్నేహలత, రవినాయక్ తదితరులు ఉన్నారు.

## శివాలయ నిర్మాణానికి భూమి పూజ



ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన పారిజాత

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్‌లోని వెంకటేశ్వర కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం భూమి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హాజరైన కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో బంగారి అశోక్, యాతం మహేందర్, బంగారి శేఖర్, సుభాన్ యాదవ్, కాలనీ అధ్యక్షుడు రంగారావు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం న్యాయం చేయాలి : బాధితులు



సమావేశంలో వివరాలు తెలుపుతున్న బాధితులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** సివిల్ వివాదంలో పోలీసులు అత్యుత్సాహం చూపిస్తున్నారని, కోర్టుఆదేశాలను బేఖాతర్ చేస్తు రెవెన్యూ, పోలీసు అధికారుల అండదండలతో తమపై దౌర్జన్యం చేసి తమ స్థలాన్ని ఆక్రమణదారులు కబ్జా చేసారని ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకుని తమకు న్యాయంచేయాలని బాధతులు పేర్కొన్నారు. మలక్‌పేట బాధితుల నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జంగాల శ్రీశైలం యాదవ్, జంగాల నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిదిలోని కొత్తపేట ఫణిగిరి కాలనీలో రెండు ఎకరాల 14 గుంటల స్థలాన్ని తమకుటుంబం 1955లో ప్రభుత్వం ఆక్షన్‌లో కొనుగోలు చేసామని, ఆ స్థలంలో గడ్డి పెంచుతూ పాల వ్యాపారం చేస్తున్నామన్నారు. తమ స్థలంపై కన్నేసిన బడా వ్యాపారి ఆ స్థలం నాదంటూ కోర్టును ఆశ్రయించగా, విచారించిన న్యాయస్థానం 2004 పిటిషన్ కొట్టివేస్తూ తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందిన వారు వివరించారు. అనంతరం ఈ బడా వ్యాపారి చనిపోవడంతో వారి కుమారులు రాజకీయ పలుకుబడి, అధికారుల అండతో తమ స్థలాన్ని కబ్జా చేసి, ఈ నెల 21వ తేదీన వారు భారీ పోలీసుల బలగాలు, గుండాలతో వచ్చి అక్రమంగా స్థలంలోకి ప్రవేశించి నిర్మాణాలను కూల్చివేసి నేలమట్టం చేయడంతోపాటు సిసి కెమెరాలను ధ్వంసం చేసారు. కబ్జాదారులు రెచ్చిపోయి తమ నిర్మాణాలు కూల్చివేసి ప్రహారీ నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ సంఘటనపై ప్రజాపాలనలో సైతం ఫిర్యాదు చేసామన్నారు. కోర్టు ఆదేశాలను అమలు చేయాల్సిన పోలీసులు, కబ్జాకోరులకు కొమ్ముకాస్తున్న అధికారుల, పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కోర్టు తీర్పు ప్రకారం స్థలాన్ని తమకు అప్పగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సులోచన, వరలక్ష్మి, ఇందిర, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో పూజలు

**మలక్‌పేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మూసారాంబాగ్‌లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులకు పెద్ద ఎత్తున హాజరై పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు జూకంటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కాటపల్లి రాజేశ్వరరావులు మాట్లాడుతూ పౌర్ణమినిపురస్కరించుకుని ఆలయంలో పూజలు నిర్వహించడంతోపాటు శ్రీ సత్యనారాయణస్వామి వారి వ్రతము నిర్వహించారు. చక్రవర్తుల గోపికృష్ణ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమని పురస్కరించుకుని ఆలయంలో వ్రతం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విష్ణువర్ధన్‌యాదవ్, జంగయ్యగౌడ్, నర్సింహ్మ, జంగారెడ్డి, విశాల్, ధర్మరాజు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం విద్యుత్ సరఫరా : ఎస్ఇ కరుణాకర్



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎస్ఇ కరుణాకర్, డిఇ సురేష్ తదితరులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం విద్యుత్ సరఫరాను అందించాలని రంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ కరుణాకర్ పేర్కొన్నారు. చంపాపేట విద్యుత్ శాఖ కార్యాలయంలో డివిజన్‌లో ఇంజనీర్ పెద్దింటి సురేష్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయంలేకుండా చర్యలుతీసుకోవాలని, వేసవికాలం దృష్ట్యా గృహవినియోగదారులకు, వ్యవసాయదారులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా కార్యాచరణ సిద్ధంచేసుకోవాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. సమస్యలు తలెత్తితే సకాలంలో స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్లపై దృష్టి సారించాలని, అవసరమైతే అక్కడే అదనపు ట్రాన్స్‌పార్మర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణలో మోడి పని తీరు అబ్బుర పరుస్తుంది : మాజీ మంత్రి ఈటెల



ఈటెలను శాలువతో సన్మానిస్తున్న లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** భాషలు,ప్రాంతాలు వేరైనా మోదిని మరోసారి ప్రధానిగా చూడాలనుకుంటున్నారని మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం బిఎన్‌రెడ్డినగర్‌లో జరిగిన విజయ సంకల్ప యాత్రకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసారు. అంతకుముందు స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈటెల మాట్లాడుతూ దేశ రక్షణ విషయంలో, పౌరులను కాపాడే విషయంలో ప్రధాని పని తీరు దేశాన్ని అబ్బురపరుస్తుందన్నారు. మైనార్టీలు సైతం మరోసారి మోడిని గెలిపించాలనుకుంటున్నారని, దేశ సమగ్రత, అభివృద్ధి మోడితోనే సాధ్యమన్నారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం ఏ జాతి వ్యతిరేకతలేదని ప్రజల విశ్వాసాన్ని కాపాడడంలో మోది ముందు వరుసలో ఉన్నారన్నారు. ప్రపంచ దేశాలు సైతం మోడి పని తీరును అభినందిస్తున్నాయన్నారు. అధిష్ఠానం ఆదేశిస్తే మల్కాజిగిరి పార్లమెంట్ నుండి పోటీ చేస్తానని ఈటెల వెల్లడించారు. అనంతరం బిఎన్‌రెడ్డినగర్ చౌరస్తాలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత మండపంవద్దకు వెళ్లి విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్న నాయకులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మురళీధర్‌రావు, ఎస్‌విఎస్ ప్రభాకర్, సామ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపితోనే అభివృద్ధి సాధ్యం : కరుణగోపాల్



కరుణగోపాల్ సమక్షంలో బీజెపి పార్టీలో చేరుతున్న మహిళలు, యువత

**నేరేడ్‌మెట్ ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** ప్రధాని మోదీ ప్రజలకోసం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై దేశ యువత, మహిళలు పెద్ద సంఖ్యలో బీజెపి పార్టీ చేరుతున్నట్లు బీజేపి ఉమెన్స్‌పాలిటిక్స్ అండ్ రీసెర్చ్ నేషనల్ ఇన్‌చార్జి కరుణ గోపాల్ పేర్కొన్నారు. శనివారం వినాయక్‌నగర్‌డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్‌మెట్ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 150మంది మహిళలు, యువత ఆమె సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశాభివృద్ధికి మోదీ చేస్తున్న కృషి కారణంగా ఎంతోమంది మహిళలు, యువత బీజేపి తీర్థం పుచ్చుకుంటున్నారన్నారు. భారతదేశ ప్రధానిగా నరేంద్రమోదీ మళ్ళీ పగ్గాలు చేయడం ఖాయమన్నారు. రానున్న ఎన్నికల్లో మల్కాజిగిరి బీజెపి ఎంపీ అభ్యర్థిని బీజెపి ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్ కుప్పుస్వామి, లయన్ విజయ్‌కుమార్, లయన్ రాజా రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నాచారం పటేల్‌కుంట చెరువుల్లో గుర్రపు డెక్కల తొలగింపు : కార్పోరేటర్ శాంతిశేఖర్



గుర్రపు డెక్కలను తొలగింపజేస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** నాచారం పటేల్ కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కల కారణంగా ఇటీవల దోమల సమస్య పెరిగింది. దీంతో కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, ఎమ్మెల్యే బీఎల్ఆర్ చొరవతో చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కలను శనివారం కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తొలగింపజేయించారు. అదేవిదంగా హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువులో ఉన్న గుర్రపు డెక్కలను తొలగింపు పనులను ప్రారంభిస్తామని కార్పోరేటర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఎంటమీలజీ రజిని, ఎంటమాలజీ సుపర్‌వైజర్ నరసింహ్మ, నాయకులు సాయిజన్ శేఖర్, కట్టబుచ్చన్న గౌడ్, హరిప్రసాద్, జాంగీర్, షేఖ్ అమీర్ సంతోష్ తధితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించండి : కమిషనర్ సత్యనారాయణరెడ్డి

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, సకాలంలో ఇంటి పన్నులు, వ్యాపార లైసెన్సులు (ట్రేడ్ లైసెన్సులు) చెల్లించి తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కమీషనర్ సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీరామ్ నగర్ కాలనీలోని వివిధ వార్డులలో మున్సిపల్ సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్ళి పన్ను వసూళ్ల చేయడం జరిగింది. ప్రజలందరూ సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించుట ద్వారా మున్సిపాలిటీ అభివృద్ధి అవుతుందన్నారు. స్వచ్ఛందంగా వచ్చి ఇంటి పన్నులు, వ్యాపార లైసెన్సులు చెల్లించిన వారిని కమీషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీవీ శ్రీధర్ రెడ్డి, హరీష్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎస్‌సిలో పోస్టులను ప్రకటించి కళారంగానికి ఊపిరి పోయాలి



మంత్రి జూపల్లికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

**వనస్థలిపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలోనిర్వహించే మెగా డిఎస్సీ, టిఆర్‌టిలో ఖాళీగా ఉన్న ఆర్ట్స్, క్రాఫ్ట్స్, మ్యూజిక్ పోస్టులను ప్రకటించాలని కోరుతూ రాష్ట్ర అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు మంత్రి కార్యాలయంలో ఆర్ట్స్, క్రాఫ్ట్స్, మ్యూజిక్ నిరుద్యోగుల అసోసియేషన్ నాయకులు రాజన్‌చంద్ర, సహేదబేగం, ఎండి వాహెద్ అలీలు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కళలను నమ్ముకున్న అభ్యర్థుల జీవితాలు అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్నాయని 30 సంవత్సరాలుగా డిఎస్సీలో డ్రాయింట్ పోస్టుల ఊసే లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం నిర్వహించే మెగా డీఎస్సీలో డ్రాయింగ్ క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను ప్రకటించి కళారంగానికి ఊపిరి పోయాలని మంత్రికి విన్నవించారు. స్పందించిన మంత్రి సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీనిచ్చారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశ్రీ, అనిల్, నందిని, అశోక్‌కుమార్, రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రకు తరలిన శ్రేణులు



విజయసంకల్పయాత్రకు హబ్సిగూడ నుంచి ర్యాలీగా వెళ్తున్న బిజెపి నేతలు

**ఉప్పల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మల్కాజిగిరి పార్లమెంట్‌లో విజయ సంకల్ప యాత్ర బస్సు యాత్రలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గంలో బీజేపీ అసెంబ్లీ గిరిజనమోర్చా కన్వీనర్ బానోత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో హాబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్.8 గాంధీ గిరిజన కాలనీ వద్ద కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా, నాయకులు మురళీధర్‌రావు, ఆర్మూర్ ఎమ్మెల్యే పార్లమెంట్ ఇన్చార్జి పైడి రాకేష్‌రెడ్డి,రాష్ట్ర ఉపాదక్ష్యులు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్‌గౌడ్, తదితర నాయకులకు భారీగా స్వాగతం పలికారు. అనంతరం గజ మాలతో సత్కరించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజ ల్లోకి తీసుకెల్లి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. అనంతరం స్ట్రీట్ నెంబర్ 8లోని కెప్టెన్ వీరరాజిరెడ్డి విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలతో కలిసి యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చేతన హరీష్, మాజీ కౌన్సిలర్ తిండేరు హనుమంత్‌రావు, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘుపతిగౌడ్, రవీందర్‌రెడ్డి, వెంకన్న, కార్యదర్శి చింతకింది ప్రవీణ్, రాగి లతారెడ్డి, సాధినేని గీతా, బి.దినేష్ నాయక్, శ్రీధర్,భాను, విక్రాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి : సుబ్రహ్మణ్యం




సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న సుబ్రహ్మణ్యం, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని డిఆర్‌డిఓ శాస్త్రవేత్త డాక్టర్ కరుణానిధి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని దిల్‌సుక్‌నగర్ అనిబిసెంట్ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాత్మిక విలువలతో కూడుకున్న వైజ్ఞానిక విద్య దాని ఆవశ్యకత అన్న అంశంపై నిర్వహించిన కార్యమ్రానికి ఆయన ముఖ్య అతిథులగా హాజరై కళాశాల ప్రెసిడెంట్, సెక్రటరీ డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ రాజవల్లితో కలసి జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు ఆధ్యాత్మిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, వైజ్ఞానిక విద్య, క్రమశిక్షణతోపాటు పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని కోరారు. అనంతరం ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎఒ రవీందర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీస్ సొసైటీ స్థలాన్ని అప్పగించాలని ప్రభుత్వానికి సభ్యుల వినతి



వివరాలు వెల్లడిస్తున్న ఇండస్ట్రీస్ సొసైటీ సభ్యులు

**సైదాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులుగా తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన ప్లాట్లు అక్రమణకు గురికావడంతో 40 ఏళ్లుగా తాము చేస్తున్న న్యాయపోరాటాన్ని తెలంగాణా ప్రభుత్వం గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ హౌజింగ్ సొసైటీ కన్వీనర్ కె.ఎస్.ఆర్ మూర్తి కోరారు. సొసైటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1976లో ఏర్పాటు చేసిన తమ సొసైటీ 1981లో సింగరేణి కాలనీలో ప్రభుత్వం నుంచి భూమిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అయితే ఆ భూమిని 20 సంవత్సరాల క్రితం కొంతమంది ఆక్రమించుకుని గుడిసెలు వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి డబ్బు చెల్లించి తాము కొనుగోలు చేసిన భూమిని అక్రమణల నుంచి తప్పించి తమకు అప్పగించాలని కలెక్టర్‌కు, రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని, తమ న్యాయమైన సమస్యను పరిష్కరించాలని ప్రజాపాలనలో కూడా వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. సొసైటీ సభ్యుల్లో కొందరు ఇప్పటికే మరణించారని, మరికొందరు వృద్ధాప్యంలో సొంతగూడు లేక అద్దె ఇళ్లల్లో ఉంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ సమస్యపై స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బాలప్రసాద్, కో కన్వీనర్ ఉదయ్ చంద్, కోశాధికారి మల్లికార్జున శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## నాలా పూడికతీత పనులు వేగవంతం : కార్పోరేటర్ బన్నాల గీత



నాలా పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత

**ఉప్పల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ హైకోర్టు కాలనీ నుండి కావేరినగర్ కల్వర్టు వరకు 12లక్షల వ్యయంతో చేపడుతున్న ఇరిగేషన్ నాలాపూడికతీత పనులను శనివారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పరిశీలించారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గత శాసనసభ సమావేశాలు మరియు జిహెచ్ఎంసి సమావేశాల్లో నాలా పూడిక తీత పనుల ప్రస్తావనకు స్పందనగా జిహెచ్ఎంసి అధికారులుస్పందిస్తూ పూడికతీత పనులు ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలం లోపు పూడికతీత పనులు పూర్తి చేయాలని, అదేవిధంగా హైకోర్టు కాలనీ నుండి కావేరి నగర్ కల్వర్టువరకు నాలాలో ఎటువంటి వ్యర్థపదార్థాలు లేకుండా వర్షపు నీరు సాఫీగా వెళ్లే విధంగా గార్బేజ్, డిస్మెంటల్, డిబరిస్ లాంటి వ్యర్థాలను తొలగించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎఇ రాజ్‌కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్, బాలు, పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో హనుమంతుని హోమం



హోమంలో పాల్గొన్న దివ్యశ్రీ రమణ చక్రవర్తుల

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** అపమాన సూక్త హనుమంతుని హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొత్తపేటలోని శ్రీ లక్ష్మీ నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో దివ్యశ్రీ రమణ చక్రవర్తుల నేతృత్వంలో హనుమంతుని హోమం వేదబ్రాహ్మణుల మంత్ర ఉత్సరణ మధ్య వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నారాయణ సేవాసమితి డైరెక్టర్ వెంకట రమణ చక్రవర్తుల, సభ్యులు తిమ్మారెడ్డి, నిర్మల, రచన, శ్రీధర్, శారద, పావని, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి వక్తలు కావాలి : నారాయణ డిజిఎం, ఎజిఎంలు




విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసిన డిజిఎం, ఎజిఎంలు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** విద్యార్థులు మంచి వక్తలుగా తయారు కావాల్సిన అవసరం ఉందని నారాయణ పాఠశాల డిజిఎం గోపాల్‌రెడ్డి, ఎజిఎం రవీందర్‌లు పిలుపునిచ్చారు. శనివారం మీర్‌పేట్‌లోని నారాయణ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో వనస్థలిపురం జోన్ విద్యార్థులకు వక్తృత్వ (ఉపన్యాస) పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మంచి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు డిజిఎం, ఎజిఎంలు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యం అవసరమన్నారు. మంచి వక్తలుగా తయారైతే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌డి హెడ్ శివరంజని, మహేశ్వరి, మీన, కో-ఆర్డినేటర్లు మనోహర్, వాణి, స్వప్న, సాఫ్ట్ స్కిల్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన జోజిరెడ్డి, రవితేజ, రాజమోహన్, వనస్థలిపురం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 27వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు



కరపత్రం ఆవిష్కరిస్తున్న మునిపల్లి శ్రీనివాసరావు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ఆర్కే పురం లోని శ్రీ ప్రత్యంగిరా దేవి బ్రహ్మోత్సవాలు ఈనెల 29నుండి ప్రారంభం కానున్నాయి. ఆర్కే పురంలోని కుర్తాళం పీఠం ఆదిపరాశక్తి శ్రీ ప్రత్యంగిరా దేవి వార్షిక బ్రహ్మోత్సవములు 29నుండి మార్చ్ 2వరకు జరుగుతాయని ఆలయ సెక్రెటరీ మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహా స్వామి వారి ఆశీస్సులతోప్రతి రోజు విశేష 18 రకముల అభిషేకములు, హోమములు, మహిళలతో కుంకుమార్చన, భక్తి సంగీతము, మహా నక్షత్ర హారతులు, పల్లకీ సేవ ఉంటుందని తెలిపారు. శనివారం బ్రహ్మోత్సవముల కరపత్రమును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విఠల్ శర్మ, సాయికుమార్ శర్మ, హేమంత్ శర్మ, రామశర్మ,, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి, రమాదేవి, గణేష్ పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు

**వనస్థలిపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** నందనవనం స్మశాన వాటిక అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ కోరారు. జిహెచ్ఎంసి ఏఈ హేమునాయక్‌తో కలిసి నందనవనంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపడుతూ త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు. స్మశాన వాటికను అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని నిధులు మంజూరు చేయించి పూర్తిగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. డివిజన్లో ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు డివిజన్లో నెలకొన్న సమస్యలను ప్రణాళికాబద్ధకంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు నూతనంగా ఏర్పడ్డ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.